సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

| సంపుటి : 02 | సంచిక : 76 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | మంగళవారం | 08.07.2025 |
|---|---|---|---|---|


ఫ్లాష్.. ఫ్లాష్..

## జనగామ జిల్లాలో...

# దారుణం

- భర్తను కడతేర్చిన భార్యలు
- లింగాలగణపురం మండలం పిట్టలోనిగూడెంలో ఘటన

మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :

జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం పిట్టలోనిగూడెంలో దారుణం జరిగింది. ఇద్దరు భార్యలతో సంతోషంగా ఉండాల్సిన భర్త వారి చేతిలోనే బలయ్యాడు. సోమవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన వివరాలు స్థానికుల కథనం ప్రకారం.. భువనగిరి యాదాద్రి జిల్లా గుండాలకు చెందిన కాలియా కనకయ్య(30)కు శిరీష, గౌరమ్మ (అక్కా చెల్లెల్లు ) అనే భార్యలు ఉన్నారు. గత ఏడాది కింద కనకయ్య తన అత్తను హత్య చేసి జైలుకు వెళ్లి వచ్చాడు. అప్పటి నుంచి భార్యలు కాపురానికి వెళ్లకుండా తల్లిగారింటిలోనే ఉంటున్నారు.



సోమవారం రాత్రి చిత్తుగా మద్యం తాగిన కనకయ్య అదే మత్తులో భార్యలను కూడా హతమార్చేందుకు వచ్చాడని తెలిపారు. ఈ గొడవలో భార్యలు ఆయనను గొడ్డలితో హతమార్చినట్టు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

- టీబీ రహిత సమాజం కోసం కృషి చేయాలి
- డాక్టర్లు నిబద్ధతతో పనిచేయాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా

2వ పేజీ





## క్లీన్ అండ్ గ్రీన్..

పారిశుద్ధ్యం పనులపై జనగామ మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ.. బీఆర్ఎస్ ఆరోపించింది. సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు 'క్లీన్ అండ్ గ్రీన్ జనగామ' పేరుతో రోడ్లు ఊడ్చి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ఈ క్రమం నిర్వహించిన వెంటనే స్పందించిన మున్సిపల్ అధికారులు పట్టణంలో మధ్యాహ్నం వరకు పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులు మొదలు పెట్టడం విశేషం. - మన చౌరాస్తా, జనగామ





## ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన

# కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**చేర్యాల, మన చౌరాస్తా :** ఇటీవల ప్రమాదానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా పల్లాతో మాట్లాడి ఆయన యోగక్షేమాలు తెలుసుకొని ప్రజా జీవితంలోకి తొందరగా రావాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో నాయకులు పుర్మా ఆగంరెడ్డి, దాసరి శ్రీకాంత్, బందీగ రాకేష కృష్ణన్, రంగు శివ శంకర్ గౌడ్, నిమ్మతి మహేందర్ రెడ్డి, పాల లక్ష్మీనారాయణ, అందె నాని, తాటికొండ సదానందం, కాశెట్టి ఉపేందర్ తదితరులు ఉన్నారు.





# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

## కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా చెప్పారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి కలెక్టర్ ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన యంగలి నగేష్ తాను దివ్యాంగుడు నని, ఉండడానికి ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉంటూ ఇంటర్నెట్ సెంటర్ తో ఉపాధి పొందుతున్నానని, తనకు ఇల్లు మంజూరు చేయాలని కోరగా తప్పనిసరిగా అర్హులైన వారికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఎస్.ఎఫ్.ఐ అధ్యక్షుడు పి.లవకుమార్, జిల్లా సెక్రెటరీ డి.సుమ తమ దరఖాస్తు అందిస్తూ ఫీజు రియింర్స్‌మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయించాలని గురుకులాల్లో దోమతెరలు బెడ్ షీట్స్ అందించాలని విజ్ఞప్తిని అందజేశారు.





రఘునాథపల్లి మండలం మేకలగట్టు గ్రామానికి చెందిన దేవేందర్ తన తన తండ్రి ముడావత్ లింబ సర్వే నెంబర్ 310 లో 2008 సంవత్సరంలో సర్పంచ్ అనుమతి పొంది ఇంటిని నిర్మించుకోవడం జరిగిందని, ఆ అనుమతి ధ్రువీకరణ పత్రం మంజూరు చేసి ఇంటి నెంబరు ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నాడు.

బచ్చన్నపేటకు చెందిన జిల్లా విజయలక్ష్మి తన పాత హరిజనవాడలో సర్వే నెంబర్ 403/82, 404/82లో సొంత స్థలంలో గంధమల్ల ఇస్తారి ఆక్రమించి రేకుల షెడ్డును అక్రమంగా నిర్మిస్తున్నారని తగిన చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వీకరించిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ గ్రీవెన్స్ డే లో ఆర్డిఓ గోపిరామ్, డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమంత నాయక్, డీఆర్డీవో వసంత, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఇండ్ల కూల్చివేతలు ఆపాలి

**-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్**

**చేర్యాల, మన చౌరాస్తా :** జనగామ-సిద్దిపేట రాజీవ్ రహదారికి ఇరువైపులా చేర్యాల పట్టణంలోని మున్సిపాలిటీకి సంబంధించిన అదనపు డ్రైనేజీ నిర్మాణం పేరుతో ఇండ్ల కూల్చివేతను వెంటనే ఆపివేయాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్ డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భావోద్వేగాల పునాదుల మీద నిర్మితమైన ఏ నిర్మాణమైన అభివృద్ధి పేరిట నేలమట్టం చేస్తూ సామాన్య ప్రజల కన్నీటికి కారణం అవుతుందని, ప్రభుత్వం ఒక మనిషి తినడానికి తిండి, కట్టుకోడానికి బట్ట, ఉండటానికి ఇల్లు సరిపోతుంది అంటారు కానీ ఇవన్నీ ఉండాలంటే బ్రతకడానికి, భవిష్యత్ పై భరోసాగా ఉండానికి ఉన్నదాంట్లో కలిగిన కాడికి రోడ్డుపై ఇండ్లు కట్టుకొని జీవనాధారం వెళ్లదీస్తుంటే రోడ్డు వెడల్పు పేరుతో వాటిని నామరూప లేకుండా చేసే ప్రక్రియ చేర్యాలలో మొదలైంది. చాలామంది ప్రజలు ఇంతకు మునుపే రోడ్ వెడల్పు పేరుతో ఇండ్లను, షాపులు పెట్టుకుని జీవిస్తున్న అనేకమంది రోడ్ పాలుచేసింది. ఇప్పుడు మరింత రోడ్డు వెడల్పు అదనపు డ్రైనేజీ పేరుతో మరోసారి రోడ్డు పక్కన ఉన్న ఇండ్లను, షాపులను నేలమట్టం చేయడానికి యంత్రాంగం రెడీ అవుతుంది. చాలామంది ఇల్లు కోల్పోతున్న వారిలో స్తోమతను బట్టి తనకున్న దాంట్లో బ్రతకడానికి నిర్మించుకున్న ఇండ్లే, ఊర్లో ఉన్న ఎంతో కొంత భూములు, ఉండే ఇల్లులు, ఇంటి జాగలు అమ్మి చేర్యాల పట్టణంలో అయితే బ్రతకడానికి వీలుంటుందనే ఉద్దేశంతో ఇక్కడ పాట్లు కొని నిర్మించున్నవే, కానీ ఇప్పుడు రోడ్డు వెడల్పు పేరుతో చాలామంది బ్రతుకులు రోడ్డు పాలవుతున్నాయి. ఇల్లు కోల్పోతున్న వారిలో ఎక్కువ శాతం మధ్యతరగతి కుటుంబీకులే, వీరిలో ఇళ్లను లేదా షాప్స్ కట్టుకోవడానికి లక్షల్లో ఫైనాన్స్ తీసుకున్న వారే.. నేడు ఈ ఇళ్లను కూలగొట్టడంతో షాపుల నుండి ఆదాయం రాక ఫైనాన్స్ కట్టలేక వారి బ్రతుకులు ఎడారిగా మారే అవకాశం ఉంది. చేర్యాల పట్టణం అనేది జిల్లాల స్థాయికి రద్దీగా ఉండే ప్రాంతమేమి కాదు కానీ నేషనల్ హైవే అథారిటీ వారు ఏ ప్రాంతంలో చేయని విధంగా చేర్యాలలో మాత్రమే రోడ్డును మరింత వెడల్పుగా ఎందుకు చేస్తున్నారో తెలియక ప్రజల అయోమయ స్థితిలో ఉన్నారు. ముఖ్యంగా చేర్యాల చుట్టుపక్కల పెద్ద పట్టణాలైనా జనగామ, సిద్దిపేట పట్టణాలలో ప్రస్తుతం చేర్యాలలో మెయిన్ రోడ్ ఎంత ఉందో దాదాపు అంతే ఉంది. ఇంతకు మునుపు రోడ్ వెడల్పు కార్యక్రమం చేపట్టిన సమయంలో కూలగొట్టిన ఇళ్లను సరి చేసుకొని ఇప్పుడిప్పుడే మళ్ళీ బ్రతుకుల్లో ఆశ చిగురుతున్న సమయం మళ్లీ ఉన్న ఇండ్లను, షాప్ లను రోడ్డు పాలు చేస్తుండడంతో రోడ్ కి ఇరువైపులా నివసిస్తున్న ప్రజల బ్రతుకులు ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై వెంటనే జిల్లా కలెక్టర్, కాంట్రాక్టర్, ప్రభుత్వం స్పందించి అదనపు డ్రైనేజీ నిర్మానాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చిరు వ్యాపారులు, ఇంటి యజమానులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కమిటీ సభ్యులు పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, మనేపల్లి కిష్టయ్య, ఎగుర్ల ఎల్లయ్య, కర్రె నర్సిరెడ్డి పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను పూర్తి చేయాలి



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణ కేంద్రంలోని సంజయ్ నగర్ 53/1 సర్వేనెంబర్ భూమిలో సమీకృత ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను సీపీఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈర్రి అహల్య, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ మాట్లాడుతూ జనగామ పట్టణంలో గత ఏడు సంవత్సరాల కింద ఇంటిగ్రేటెడ్ మార్కెట్ శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. ఈ మేరకు సీపీఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ రిజ్వాన్ బాషాకు మెమోరాండం ఇవ్వడం ద్వారా సందర్శించి శుభ్రం చేయించి ప్రైమర్ వేయించారన్నారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ నాణ్యత ప్రమాణాలతో ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను పూర్తి చేసి ప్రజలకు అందించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు బాల్న వెంకట మల్లయ్య, పల్లెర్ల లలిత, బొట్ల శ్రావణ్, పాము శ్రీకాంత్, నాయకులు అజ్మీర సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.







# పెంచిన పెన్షన్ రూ.6 వేలు ఇవ్వాలి

## ఎన్పీఆర్డీ జనగామ జిల్లా అధ్యక్షుడు పాముకుంట్ల చందు

**జనగామ/బచ్చన్నపేట, మన చౌరస్తా :**

పెంచిన వికలాంగుల పెన్షన్ రూ. 6 వేలు వెంటనే ఇవ్వాలిని, వికలాంగుల కార్పొరేషన్‌ను బలోపేతం చేసి, జిల్లాలో టీసీపీసీ కేంద్రాన్ని ఏర్పాటు చేయదంతో పాటు జిల్లాలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జులై 21న కలెక్టర్ కార్యాలాయం ముందు జరిగే ధర్నాకు వికలాంగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎన్పీఆర్డీ జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాముకుంట్ల చందు, బిట్ల గణేష్‌లు పిలుపునిచ్చారు. సోమవారం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక బచ్చన్నపేట మండలం అధ్యక్షురాలు మోతే వెంకటమ్మ, కార్యదర్శి మామిడాల రాజేశ్వరి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల తహసీల్దార్ రామానూజచారీ, జనగామలో తహసీల్దార్ హుస్సేన్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో వికలాంగుల పింఛన్లు, ఇండ్ల స్థలాలు, ఇంటి లోన్లు , సబ్సిడీ రుణాలు తదితర సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. జిల్లాలో 11,700 మంది వికలాంగులకు మాత్రమే చేయూత పెన్షన్లు వస్తున్నాయని, గత 10 సంవత్సరాల నుండి కొత్త పింఛన్ల కోసం వికలాంగులు దరఖాస్తు చేసుకున్న కొత్త పింఛన్లు రాక అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేయాలని, జిల్లాలో టీసీపీసీలను ఏర్పాటు చేయాలని, వికలాంగుల కార్పొరేషన్లో క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం ఉద్యోగలను ప్రకటించి, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6వేలకు వెంటనే పెంచి అమలు చేయాలని అన్నారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం జులై 21న జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు వికలాంగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రావుల శ్రీనివాస్, డి. వీరన్న, బచ్చన్నపేట మండల మహిళా అధ్యక్షురాలు మామిడాల రాజేశ్వరి, మండల కార్యదర్శుల మోతే వెంకటమ్మ, మండల ఉపాధ్యక్షులు బైరగోని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి పుస్తెలతాడు చోరీ



**చేర్యాల, మన చౌరాస్తా :** వృద్ధురాలి మెడలో నుంచి పుస్తెలతాడు అపహరించిన సంఘటన మండలంలోని తాడూరు గ్రామ క్రాసింగ్ వద్ద సోమవారం జరిగింది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఈరు సత్తవ్వ తన భర్త యాదయ్యతో కలిసి తాడూరుకు వెళ్లడానికి సిద్దిపేట ప్రధాన రహదారి పక్కన వేచి ఉన్న క్రమంలో బైక్ పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు లిఫ్టు ఇస్తామని చెప్పి నమ్మించి బైకుపై ఆమెను ఎక్కించుకొని కొంత దూరం వెళ్లిన తర్వాత మెడలో ఉన్న పుస్తెలతాడును అపహరించి ఆమెను మధ్యలో వదిలి వెళ్లారు. పుస్తెల తాడు బలవంతంగా లాగడంతో ఆమె మెడకు గాయాలు కాగా చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు బంధువులు తెలిపారు.

# టీబీ రహిత సమాజం కోసం కృషి చేయాలి

**జనగామ, మన చౌరాస్తా :** కలెక్టర్ కార్యాలయంలో టీబీ ముక్త్ భారత్ అభయాన్ తో పాటు ఎన్‌సీడీ ప్రోగ్రాం అమలు తీరును జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లిఖార్జున రావుతో కలిసి పీహెచ్‌సీ, సబ్ సెంటర్స్, డాక్టర్లు వైద్య సిబ్బందితో కలెక్టర్ రిజ్వాన్ బాషా సమీక్షించారు. టీబీ రహిత సమాజం కోసం వైద్య అధికారులు కృషి చేయాలన్నారు. హాస్పిటల్‌కు వచ్చే పేషంట్లను పరిశీలిస్తూ అనుమానితులకు పరీక్షలు నిర్వహిస్తూ టీబీ కేసులను గుర్తించాలన్నారు. టీబీ కేసులను గుర్తించేందుకు వైద్య పరీక్షల లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ప్రధాన అజెండాగా పెట్టుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టీబీ పై పట్టు సాధించేందుకు సమూలంగా నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నందున వైద్యాధికారులు సిబ్బంది టీబీ అనుమానితులను గుర్తించడంలో పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. అవసరమైన చోట క్యాంపులు నిర్వహించాలని తద్వారా కేసులను నమోదు చేయవచ్చునని అన్నారు. సమావేశంలో పీహెచ్‌సీ, సబ్ సెంటర్ల డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చూచిరాత పుస్తకాల వితరణ



**జనగామ, మన చౌరాస్తా :** చిన్నతనం నుంచే రాత గుండ్రంగా అందంగా రాయడం అలవాటు చేసుకోవడం వల్ల భవిష్యత్ లో తలరాత మారి ఉత్తములుగా రాణిస్తారని లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. జూలై 7 న లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ ఆధ్వర్యంలో బచన్నపేట మండలం కొడవటూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్, చూచి రాత పుస్తకాల పంపిణీ కార్యక్రమం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ప్రధానోపాధ్యురాలు గొట్టం రాజశ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కన్నా మాట్లాడుతూ క్లబ్ పూర్వ అధ్యక్షుడు శ్రీభాష్యం రఘు తన కుమారునికి ఉద్యోగం వచ్చిన సందర్భంగా పురస్కరించుకొని మొదటి నెల వేతనం నుంచి రూ. 15 వేలు వెచ్చించి విద్యార్థులకు కావలసిన పుస్తకాలు వితరణ చేయడం అభినందనీయం అన్నారు. క్లబ్ అధ్యక్షుడు కె. సత్యనారాయణ మాట్లాడుతూ త్వరలో విద్యార్థుల కోసం దంత పరీక్ష, నేత్ర పరీక్షా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ప్రకటించారు. దాత శ్రీభాష్యం రఘు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ చిన్నప్పటి క్లాస్మేట్స్మని ఆ చనువుతో తమ విద్యార్థులకు చూచి రాత పుస్తకాలు కావాలని కోరగానే మా అబ్బాయి అంగీకరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో శేషాద్రి, క్లబ్ కార్యదర్శి పి. సురేష్ కుమార్, కోశాధికారి ఎస్. ప్రవీణ్, వడిశర్ల ప్రవీణ్, కె. సాయి, ఉపాధ్యాయులు ఎం. అంజయ్య బి. శ్రీనివాస్, జి. రమేశ్, సిహెచ్. విజయ్ కుమార్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రూప చైతన్య తదితరులు పాల్గొన్నారు.




# కింగ్డమ్ రిలీజ్‌కు సిద్ధం

టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా 'కింగ్డమ్'. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో విజయ్ దేవరకొండ ఓ ఇంటెన్స్ యాక్షన్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటి వరకు విడుదలైన పోస్టర్స్, గ్లింప్సెస్ చూసిన ప్రతి ఒక్కరికీ ఆయనలో కొత్త యాంగిల్ కనిపిస్తోంది. ఈ పాత్ర కోసం విజయ్ భారీగా ట్రాన్స్‌ఫర్మ్ అయినట్టు- సమాచారం. అతని పెర్ఫార్మెన్స్ ఈసారి మరో లెవెల్‌లో ఉండనుందట. ఇక భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా.. ఇటీవల వరుస వాయిదాలు తీసుకుంటూ వచ్చిన 'కింగ్డమ్', ఎట్టకేలకు రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకుంది. ఇప్పటికే రిలీజ్ వాయిదాల కారణంగా నిరాశ చెందిన ఫ్యాన్స్ ఇప్పుడు ఊపిరి పీల్చు కుంటు-న్నారు. మొత్తనికి 'కింగ్డమ్' మూవీ, ఇప్పుడు దూసుకెళ్లేందుకు సిద్ధమైంది. అభిమానులకూ, బాక్సాఫీస్‌కి ఇది మంచి ఉత్సాహం కలిగించే సినిమా కావొచ్చని ఇండస్ట్రీలో జోరుగా చర్చ సాగుతోంది.

# చిరు సినిమాలో వెంకీ మామా..

స్టార్ హీరో వెంకటేశ్ తన రానున్న సినిమాల లైనప్ చెప్పి అభిమానుల్లో జోష్ నింపారు. అమెరికాలో వైభవంగా జరిగిన 'నాట్స్ 2025'లో సందడి చేసిన వెంకటేశ్ తన సినిమాల గురించి మాట్లాడారు. ప్రస్తుతం ఇవి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వెంకీ చిరంజీవి సినిమాలో కనిపించనున్నట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ విషయాన్ని వెంకీ మామ కూడా ధ్రువీకరించారు. ఆ పాత్ర ఎలా ఉంటుందో కూడా చెప్పారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌తో ఓ ప్రాజెక్ట్ చేస్తున్నా. అలాగే చిరంజీవి సినిమాలో అతిథి పాత్రలో నటిస్తున్నాను. అది చాలా ఫన్నీగా ఉంటు-ంది. ప్రేక్షకులకు నవ్వులు పంచుతుంది. అలాగే మీనాతో కలిసి 'దృశ్యం 3' సినిమా చేస్తున్నా. ఇటీవల అనిల్ రావిపూడితో కలిసి 'సంక్రాంతికి వస్తున్నాం'తో హిట్ కొట్టాం. మేమిద్దరం మళ్లీ రాబోతున్నాం. వీటన్నింటితో పాటు- మరో భారీ ప్రాజెక్ట్‌లో నా స్నేహితుడితో కలిసి నటిస్తున్నాను. తెలుగు ఇండస్ట్రీలో ఆయన ఓ పెద్ద స్టార్' అని వెంకటేశ్ తెలిపారు. తనపై ప్రేమాభిమానాలు చూపుతోన్న అభిమానులకు నాట్స్ వేదికగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ ఏడాది పెద్ద పండగకు 'సంక్రాంతికి వస్తున్నాం' అంటూ పెద్ద విజయాన్ని సొంతం చేసుకున్నారు వెంకటేశ్. వచ్చే సంక్రాంతికి అనిల్ రావిపూడి - చిరంజీవి కాంబోలో రానున్న సినిమా విడుదల కానున్న విషయం తెలిసిందే. వినోదంతో పాటు- బలమైన భావోద్వేగాలు నిండిన యాక్షన్ ఎంటర్-టైనర్‌గా ఈ చిత్రం రూపొందనుంది. ఇందులో వెంకటేశ్ కనిపించనున్నారు. ఇందులో చిరు సరసన నయనతార నటిస్తున్నారు. దీంట్లో శివశంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో చిరు సందడి చేయనున్నారు.







## కాంతారా..ప్రీక్వెల్

# పోస్టర్ రిలీజ్

కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటించిన కాంతార చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా దేశ వ్యాప్తంగా ప్రభంజనం సృష్టించింది. ఇప్పుడు ఈ చిత్రానికి ప్రీక్వెల్‌గా ఓ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. అయితే కన్నడ స్టార్ హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు సర్‌ప్రైజ్ అందించింది 'కాంతార: ఏ లెజెండ్ - చాప్టర్ 1' సినిమా బృందం. చిత్రం అక్టోబర్ 2న విడుదల కానుందని తెలియజేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో రిషబ్ లుక్ అదిరిపోయేలా ఉంది. వరాహస్వామి గర్జిస్తే ఎలా ఉంటుందో... అలా తాజా పోస్టర్‌లో వీరోచితంగా రిషబ్ శెట్టి కనిపించారు. ఈ లుక్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రిషబ్ ముఖం పూర్తిగా కనిపించలేదు. కానీ తాజాగా రిలీజ్ చేసిన బర్త్‌డే పోస్టర్‌లో మాత్రం ఆయన పవర్‌ఫుల్ లుక్‌తో ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ అందించారు. ఇది అసలు సిసలైన ఫస్ట్ లుక్ అని అభిమానులు భావిస్తున్నారు. 'కాంతార' తొలి భాగం రిలీజైనప్పుడు ఈ సినిమాని పాన్ ఇండియాగా రిలీజ్ చేయాలనే ఆలోచన రిషబ్‌కి లేదు. కానీ కన్నడలో ఘన విజయం సాధించిన తర్వాత తెలుగు, తమిళ, హిందీ సహా ఇతర భాషల్లో విడుదలై సంచలనం రేపింది. అదే విజయంతో ప్రీక్వెల్‌కు శ్రీకారం చుట్టారు. హోంబలే ఫిలింస్ నిర్మిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 2 గాంధీ జయంతి)న విడుదల కానుంది. సినిమాను కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఇది కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద రిలీజ్ అని పేర్కొంటున్నారు. ఈ ప్రీక్వెల్ సినిమాకు రిషబ్ శెట్టే దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో 'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ సినిమాలను నిర్మించిన హోంబలే ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సంగీతాన్ని అజనీష్ లోక్‌నాథ్ అందిస్తున్నారు.